# Visit of the Secretary of the Security Council of the Russian Federation, General NikolayPatrushev to India

September 07, 2021

## రష్యా భద్రతా మండలి సెక్రటరీ, జనరల్ నికోలే పాట్రుషెవ్ భారత్ పర్యటన

సెప్టెంబర్ 07, 2021

1. జాతీయ భద్రతా సలహాదారు శ్రీ అజిత్ కె. దోవల్ కేసీ ఆహ్వానం మేరకు, రష్యా ఫెడరేషన్ భద్రతా మండలి సెక్రటరీ గౌరవనీయ జనరల్ నికోలే పాట్రుషెవ్ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఆఫ్ఘనిస్థాన్‌పై 2021 సెప్టెంబర్ 7-8 తేదీల్లో జరిగే భారత్-రష్యా ప్రభుత్వాల మధ్య అత్యున్నత స్థాయి సంప్రదింపుల కోసం ఆయన ఈ పర్యటన జరుపుతున్నారు.

2. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు రష్యా ఫెడరేషన్ అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ వ్లాదిమిర్ పుతిన్ 2021 ఆగస్ట్ 24న జరిపిన టెలిఫోన్ సంభాషణకు కొనసాగింపుగా ఈ సంప్రదింపులు చోటుచేసుకుంటున్నాయి. ఆఫ్ఘనిస్థాన్ విషయంలో కలిసికట్టుగా పనిచేయడం ఇరు వ్యూహాత్మక భాగస్వాములకు కీలకమని ఇరువురు నాయకులు అభిప్రాయపడ్డారు అలాగే ఈ విషయంలో సంప్రదింపులను కొనసాగించాల్సిందిగా తమ సీనియర్ అధికారులకు వారు సూచించారు.

3. ఈ పర్యటన సందర్భంగా, భద్రతా మండలి సెక్రటరీ ప్రధాన మంత్రి మరియు విదేశీ వ్యవహారాల మంత్రితో భేటీ అయ్యే అవకాశం ఉంది.

**న్యూఢిల్లీ**

**సెప్టెంబర్ 07, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.